

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
ఆదివారం 22 సెప్టెంబర్ 2024


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

# ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## 2025 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండే వారందరూ ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

- ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత తహసీల్దారులది.
- నవంబర్ 9, 10 తేదీలలో ప్రత్యేకత ఎస్ఎస్ఆర్ క్యాంపులు.
- అక్టోబర్ 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటన. అధికారులతో కలెక్టర్ సమీక్ష.






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. : ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులతో ధరణి, ఓటరు ఇంటింటి సర్వే , ఎల్ఆర్ఎస్, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ధరణి ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో హెచ్ఎండిఏ పరిధిలో గుర్తించిన చెరువుల మ్యాపులను సిద్ధం చేయాలి కంచెలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలన్నారు.జిల్లాలో పిహెచ్సి సెంటర్లు ఏర్పాటుకు, విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు.ప్రతి గ్రామంలో ఐ హెచ్ ఎస్ 100% పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి మండలాల్లో జరిగే సంతల్లో సామూహిక టాయిలెట్స్ కు అవసరమైన తల సేకరణకు ప్రతిపాదనని సిద్ధం చేయాలన్నారు.అధికారులు గ్రామాలు లో పర్యటించి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తేనే సమస్యలు తగ్గుతాయని అన్నారు. మళ్లీ అధిక వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఓటరు జాబితా ఇంటింటి సర్వే నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు ఈనెల 26వ తేదీలోగా 100% సర్వే పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎస్ ఎస్ ఆర్ 20 25 లో భాగంగా ఓటర్ జాబితా సవరణ కోసం కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ నమోదు ఓటర్ జాబితా సవరణ ఇంటింటి సర్వే పోలింగ్ స్టేషన్ల నిర్వహణ ఏర్పాట్లు ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు దాఖలైన దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో నియోజకవర్గాల వారీగా ప్రగతిని సమీక్షిస్తూ ఆర్డీవోలకు,తహసిల్దారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇంటింటి సర్వేకు ఈనెల 26 నాటితో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంటింటి సర్వే ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా 100% పూర్తయ్యాలా క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు, బిఎల్ఓ లను పర్యవేక్షించాలని,క్షేత్రస్థాయిలో బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి జాబితాను సరిచేయాలని,మరణించిన వారి పేర్లు తొలగించాలని, పేర్లు చిరునామాలు వంటివి ఏవైనా మార్పులు ఉంటే పక్కాగా నమోదు చేయాలని బి ఎల్ వోలు ఈ మార్పులు చేర్పులను ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని సూచించారు ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీల జరపాలన్నారు.

డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసే సమయానికి ఓటరు సవరణ జాబితా సమగ్రంగా రూపొందించబడితే తదుపరి అభ్యంతరాల కు అంతగా ఆస్కారం ఉండదు అన్నారు. ప్రతి ఓటరుకు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో తన ఓటుహక్కు ఉందో అనే వివరాలు తెలిసే విధంగా బి ఎల్ వో లు సూపర్వైజర్లు అవగాహన కల్పించి ఓటర్లలో చైతన్యం పెంపొందించేందుకు స్విప్ ఆక్టివిటీస్ ద్వారా విద్యాసంస్థలు సామాజిక మాధ్యమాలు బస్టాండ్లు రద్దీ ప్రదేశాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు . ఇంటింటి సర్వేకు వెళ్లిన సమయంలో ఎస్ఎస్ఆర్ 20 25 ఓటర్ జాబితాలో ఫోటో చిరునామా సరిగా ఉందా లేదా అన్నది ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలన్నారు.

---

### మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులపై
## చట్ట ప్రకారం చర్యలు తప్పవు
### సిపి అనురాధ



వివరాలు 4లో

### అన్నదాతకు అండగా 27న నంగునూర్
## వేదికగా బిఆర్ఎస్ పోరాటం

- రుణమాఫీ, రైతు బంధు, పంట బోనస్ కోసం ప్రభుత్వాన్ని నిలదీత.
- పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపు.

### ఎమ్మెల్యే హరీష్ రావు



వివరాలు 5లో

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే





వివరాలు 8లో

# ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి






పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగు దొడ్లు,విద్యుత్ ప్రహరీ గోడ తదితర వసతులు సరిగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని ముందుగానే పరిశీలించుకోవాలని అధికారులకు సూచించారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాల అధికారులు సన్నద్ధమై ఉండాలన్నారు బూతు స్థాయి అధికారులు సూపర్వైజర్లు ఎన్నికల విభాగం సంబంధించిన రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా కార్యకలాపాలు నిర్వహించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ నవంబర్ 9,10 తేదీలలో ప్రత్యేక క్యాంపులను బిఎల్వోలు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ లిస్ట్ లతో సిద్ధంగా ఉండి క్యాంపులు నిర్వహించాలన్నారు ఓటర్ లిస్ట్ ను పరిశీలించి ఫారం నెంబర్ 6, 7,8 లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు 20 25 జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వచ్చే వారందరికీ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు ఎందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం తీసుకోవాలని బిఎల్వోలకు ఆదేశించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు అర్హులైన వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు ఈనెల 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ నెల 29 నుండి నవంబర్ 28వ తేదీ లోపం రెండు పర్యాయాలు పోలింగ్ బూత్ స్థాయిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు డ్రాఫ్ట్ రోల్ లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్పెషల్ క్యాంపెయిన్స్ సందర్భంగా దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సవరించడం జరుగుతుందన్నారు. తాసిల్దార్ లో తమకు వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయాలన్నారు ఎక్కడైనా ప్రభుత్వ భూములు అన్యాకుమార్తమైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ , మాధురి సంబంధిత జిల్లా అధికారులు,జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దారులు పాల్గొన్నారు.

# వల్లూరులో ముదిరాజుల సామాజిక బహిష్కరణ

## ఫిర్యాదుదారుల పై జిల్లా అధికారి బెదిరింపు



చేగుంట మేజర్ న్యూస్: గ్రామ చేపల చెరువులకు ముదిరాజు కుల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పడినప్పటికీ, చేపల చెరువులపై హక్కులు తమ కులాల కే చెందుతాయని గ్రామంలోని కొన్ని కులాలు కలిసి ముదిరాజులను సామాజిక బహిష్కరణ చేసిన దురదృష్టకర సంఘటన నార్సింగి మండలం వల్లూరులో చోటుచేసుకుంది. జిల్లా అధికారులకు బహిష్కరణ విషయమై ఫిర్యాదు చేసిన ముదిరాజులదే తప్పని భయపెట్టిన  అధికారి నిర్లక్ష్య వైఖరిపై ముదిరాజు సమాజం మండిపడుతోంది.

వల్లూరు గ్రామ మత్స్యకారుల, ముదిరాజు కుల సంఘం ప్రతినిధులు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇతర గ్రామస్తులకు ఉన్న మత్స్యకార సంఘాన్ని రద్దు చేయించి, గ్రామ ముదిరాజులు గత ఏడు నెలల క్రితం నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చట్ట ప్రకారం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సంఘ సభ్యులు చెరువుల వద్ద తమ పనులు చేసుకోవడం మొదలు పెట్టడంతో గ్రామంలోని ఇతర కులాల వారు చెరువులపై హక్కు తమదేనని గొడవకు దిగడంతో తాము ఒప్పుకోలేదన్నారు చట్ట ప్రకారం ముదిరాజుల వృత్తిగా మాకు సంక్రమించిన కుల సంపదని తెలిపిన వినలేదన్నారు గ్రామంలో ముదిరాజులు ఆర్థికంగా ఎదిగితే తమ రాజకీయ పలుకుబడి తగ్గుతుందని భావించిన ఒక కులం పెద్దలు గ్రామంలోని ఇతర కులాల ను రెచ్చగొట్టి ముదిరాజులను సామాజిక బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. గ్రామంలో చనిపోయిన వారి దశదిన కర్మలో మంగలి వారు రాలేదని, అదేవిధంగా చాకలి వారు, ఇతర కులాల వారు ఎవరు ముదిరాజులకు పనులు చేయడం లేదన్నారు. ముదిరాజులతో మాట్లాడినా, వారికి సంబంధించిన పనులలో పాల్గొన్నా, దుకాణాలలో, హోటలలో కొనుగోలు చేసినా భారీ జరిమనాలు విధిస్తామని ప్రకటించారు. తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నార్సింగి పోలీస్ స్టేషన్లో 15 రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్పందించిన రామాయంపేట సి.ఐ వెంకట రాజా గౌడ్, నార్సింగి ఎ.స్సై అహమ్మద్ లు గ్రామానికి వచ్చి అన్ని వర్గాలతో మాట్లాడి ,కలిసి ఉండాలని చెప్పి ,వినాయక నిమజ్జన కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తిరిగి వస్తానని, అప్పటివరకు ఎవరు గొడవ పడొద్దు అని చెప్పి వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలో వారం క్రితం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు బహిష్కరణ విషయమై ఫిర్యాదు చేశారమని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ కార్యాలయం నుండి పిలుపు రావడంతో శనివారం వెళ్లగా బహిష్కరణ విషయం మాట్లాడకుండా అడిషనల్ కలెక్టర్ ముదిరాజులదే తప్పని తేల్చేశారని, ఇతర కులాల వారు అడిగిన విధంగా నడుచుకోవాలని సలహా ఇచ్చారని తెలిపారు.  లేకపోతే గ్రామంలో శాంతిభద్రతల సమస్య వస్తుందని, గతంలో ఘనపూర్ జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ, వినకపోతే నార్సింగి తహసిల్దార్ స్వాధీనం చేసుకునేలా ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని బెదిరించారని తెలిపారు. జిల్లా అధికారికి చెరువులలో చేపలు పట్టే అధికారం ఎవరికి ఉంటుందో కూడా తెలియక పోవడమే విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. తమ జీవనోపాధిని అధికారులే తమకు దూరం చేసేలా ప్రవర్తించడం తాము సహించలేకపోతున్నామన్నారు. చట్ట ప్రకారం తమను ఆదుకొని, సామాజిక బహిష్కరణ చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించి, తమకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని , అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వై. నర్సింలు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు డి.మహేష్ , రాష్ట్ర మత్స్యకార సంగం అధ్యక్షులు వెంకటేష్ ,ముదిరాజు నాయకులు వై. సురేష్, వై .ఆంజనేయులు, కె .ఆంజనేయులు, గణేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి పై ఫైర్ అయిన కరికె సత్యనారాయణ యాదవ్



రామచంద్రపురం మేజర్ న్యూస్  పటాన్‌చెరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కరికె సత్యనారాయణ యాదవ్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఫైర్ అయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర సెటిలర్స్‌ని నీతి లేని కుక్కలు రా మీరు ఆ మాట అన్నడాని కన్న సిగ్గు లేదా కౌశిక్ రెడ్డీ.తెలంగాణా లో మీకు ప్రతిపక్ష హోదా కల్పించిందే ఆంధ్ర సెటైలర్లు కాదా..వాళ్ళు ఓట్లు వేయకుంటే హైదారాబాద్ లో మీకు ఎమ్మెల్యే లు ఎక్కడ ఉండేవారు. ఆ ప్రతి పక్ష హోదా ఎక్కడిది మీరు అధికారం లోకి వచ్చేది లేదు పోయేది లేదు కాని, మీరు అధికారం లోకి వచ్చాక ఆంధ్రోళ్ల సంగతి తెలుస్తం అని మొరుగుతున్నవ్ గా ఈ మాట గుర్తు పెట్టుకో పాడి కౌశిక్ రెడ్డి మీకు మళ్ళీ 2028/29 జనరల్ ఎన్నికల్లో ఆ ఆంధ్ర సెటిలర్లె ఒక్క సీటు కూడా మీకు దక్కకుండా చేస్తారు

గుర్తు పెట్టుకో, మీ పార్టీలో అరికెపూడి గాంధీ ఉన్నప్పుడు తెలియదా ఆయన ఆంధ్ర వాడు అని హైదారాబాద్ ఓటర్లు గెలిపించిన ఎమ్మెల్యే లను చూస్తే సిగ్గు  అనిపిస్తలేద వల్ల ఎమ్మెల్యే పదవి ఆంధ్ర సెటిలర్ల భిక్ష గుర్తుపెట్టుకో కౌశిక్ రెడ్డి...

# పిఆర్టియు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: ఇటీవల రేగోడు మోడల్ స్కూల్ లో 12 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో శనివారం రేగోడు మోడల్ స్కూల్ లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మండల పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా అందించిన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ ,పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా బాధ్యులు వెంకన్న ,రాజు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం సివిల్ కోర్టు సేవలు ప్రారంభించాలి



అల్లాదుర్గం, మేజర్ న్యూస్ : అల్లాదుర్గం సబ్ డివిజన్ కి మంజూరు అయిన సివిల్ కోర్టు సేవలను వెంటనే ప్రారంభించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షుడు కంచరి బ్రహ్మం అన్నారు. గతేడాది జేఏసీ ఆధ్వర్యంలో 41 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి మంత్రులు, ప్రభుత్వాధికారులకు వినతి పత్రాలు ఇస్తే కోర్టును మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అల్లాదుర్గం, రేగోడ్, పెద్ద శంకరంపేట, టెక్మాల్ మండలాలకు కలిపి ఏర్పాటు చేస్తున్నట్లు తాత్కాలిక భవనాన్ని కూడా కేటాయించినట్లు చెప్పారు. అయినా సేవల్ని నేటికీ ప్రారంభించడం లేదన్నారు. ఇక్కడ కోర్టు ప్రారంభం అయితే ఈ నాలుగు మండలాల ప్రజలకు న్యాయ సేవలు వేగంగా అందుతాయని ప్రభుత్వాన్ని కోరారు. కోర్టు సేవలు అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తే మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# వల్లూరులో ముదిరాజుల సంఘ బహిష్కరణ

## ఫిర్యాదుదారుల పై జిల్లా అధికారి బెదిరింపు



చేగుంట మేజర్ న్యూస్::ఐ గ్రామ చేపల చెరువులకు ముదిరాజు కుల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పడినప్పటికీ, చేపల చెరువులపై హక్కులు తమ కులాల కే చెందుతాయని గ్రామంలోని కొన్ని కులాలు కలిసి ముదిరాజులను కుల బహిష్కరణ చేసిన దురదృష్టకర సంఘటన నార్సింగి మండలం వల్లూరులో చోటుచేసుకుంది. జిల్లా అధికారులకు బహిష్కరణ విషయమై ఫిర్యాదు చేసిన ముదిరాజులదే తప్పని భయపెట్టిన అధికారి నిర్లక్ష్య వైఖరిపై ముదిరాజు సమాజం మండిపడుతోంది.

వల్లూరు గ్రామ మత్స్యకారుల, ముదిరాజు కుల సంఘం ప్రతినిధులు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇతర గ్రామస్తులకు ఉన్న మత్స్యకార సంఘాన్ని రద్దు చేయించి, గ్రామ ముదిరాజులు గత ఏడు నెలల క్రితం నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చట్ట ప్రకారం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సంఘ సభ్యులు చెరువుల వద్ద తమ పనులు చేసుకోవడం మొదలు పెట్టడంతో గ్రామంలోని ఇతర కులాల వారు చెరువులపై హక్కు తమదేనని గొడవకు దిగడంతో తాము ఒప్పుకోలేదన్నారు చట్ట ప్రకారం ముదిరాజుల వృత్తిగా మాకు సంక్రమించిన కుల సంపదని తెలిపిన వినలేదన్నారు గ్రామంలో ముదిరాజులు ఆర్థికంగా ఎదిగితే తమ రాజకీయ పలుకుబడి తగ్గుతుందని భావించిన ఒక కులం పెద్దలు గ్రామంలోని ఇతర కులాల ను రెచ్చగొట్టి ముదిరాజులను కుల బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. గ్రామంలో చనిపోయిన వారి దశదిన కర్మలో మంగలి వారు రాలేదని, అదేవిధంగా చాకలి వారు, ఇతర కులాల వారు ఎవరు ముదిరాజులకు పనులు చేయడం లేదన్నారు. ముదిరాజులతో మాట్లాడినా, వారికి సంబంధించిన పనులలో పాల్గొన్నా, దుకాణాలలో, హోటలలో కొనుగోలు చేసినా భారీ జరిమనాలు విధిస్తామని ప్రకటించారు. తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నార్సింగి పోలీస్ స్టేషన్లో 15 రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్పందించిన రామాయంపేట సి.ఐ వెంకట రాజా గౌడ్, నార్సింగి ఎ.స్సై అహమ్మద్ లు గ్రామానికి వచ్చి అన్ని వర్గాలతో మాట్లాడి ,కలిసి ఉండాలని చెప్పి ,వినాయక నిమజ్జన కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తిరిగి వస్తానని, అప్పటివరకు ఎవరు గొడవ పడొద్దు అని చెప్పి వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలో వారం క్రితం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు బహిష్కరణ విషయమై ఫిర్యాదు చేశారమని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ కార్యాలయం నుండి పిలుపు రావడంతో శనివారం వెళ్లగా బహిష్కరణ విషయం మాట్లాడకుండా అడిషనల్ కలెక్టర్ ముదిరాజులదే తప్పని తేల్చేశారని, ఇతర కులాల వారు అడిగిన విధంగా నడుచుకోవాలని సలహా ఇచ్చారని తెలిపారు. లేకపోతే గ్రామంలో శాంతిభద్రతల సమస్య వస్తుందని, గతంలో ఘనపూర్ జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ, వినకపోతే నార్సింగి తహసిల్దార్ స్వాధీనం చేసుకునేలా ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని బెదిరించారని తెలిపారు. జిల్లా అధికారికి చెరువులలో చేపలు పట్టే అధికారం ఎవరికి ఉంటుందో కూడా తెలియక పోవడమే విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. తమ జీవనోపాధిని అధికారులే తమకు దూరం చేసేలా ప్రవర్తించడం తాము సహించలేకపోతున్నామన్నారు. చట్ట ప్రకారం తమను ఆదుకొని, కుల బహిష్కరణ చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించి, తమకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని , అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వై. నర్సింలు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు డి.మహేష్ ,ముదిరాజు నాయకులు వై. సురేష్, వై .ఆంజనేయులు, కె .ఆంజనేయులు, గణేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయులు పై విచారణకు ఆదేశించిన జిల్లా వైద్యాధికారి

- అందుబాటులో లేనని ఆర్ఎంపి వైద్యుని నిర్లక్ష్య సమాధానం
- పూర్తిస్థాయి విచారణతో నివేదిక సమర్పిస్తామన్న మండల వైద్యాధికారి శ్రీధర్



కొండపాక మేజర్ న్యూస్ : వచ్చిరాని వైద్యంతో ఓ మహిళకు ఇంజక్షన్లు చేసి ఆమె ప్రాణాపాయ పరిస్థితికి కారణమైన ఆర్ఎంపి వైద్యుడు ఆంజనేయులు పై వైద్యశాఖ అధికారులు శనివారం విచారణకు ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి ఆనంద్ ఆదేశాల మేరకు కొండపాక మండల వైద్యాధికారి శ్రీధర్ తన సిబ్బందితో కలిసి దుద్దెడలో ఆర్ఎంపి వైద్యుడు ఆంజనేయులు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చారు. అయితే సదరు వైద్యుడు నిర్వహిస్తున్న దవాఖానకు తాళం వేసి ఉండడంతో వైద్యాధికారి శ్రీధర్ అతనికి ఫోన్ చేసి విచారణకు రావాల్సిందిగా కోరాడు. దీనికి సమాధానంగా తాను అందుబాటులో లేనని, దుద్దెడలో తను నిర్వహిస్తున్న దవాఖాన వద్దకు రానని, కొండపాకలో ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తానని ఆంజనేయులు సమాధానం ఇచ్చాడు. సంఘటన జరిగిన చోటనే విచారణ నిర్వహిస్తామని. విచారణకు రావాల్సిందిగా ఆదేశించారు. బాధిత మహిళలకు చేసిన చికిత్స, ఇచ్చిన మందుల వివరాలను తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా ఆర్.ఎం పి ఆంజనేయులు దవాఖాన పక్కన నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ కేంద్రానికి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో హైదరాబాదులోని యశోద దవాఖానాలో చికిత్స పొందుతున్న మహిళ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి జరిగిన సంఘటన గురించి విచారణ జరిపారు . సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో జిల్లా వైద్య శాఖ అధికారులకు నివేదిక సమర్పిస్తామని మండల వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ముప్పారం గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. టేక్మాల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ కమర్ 52 తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం పెద్ద శంకరంపేట్ కి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా అల్లాదుర్గం మండల పరిధిలోని ముప్పారం గ్రామ శివారులో 161 జాతీయ రహదారిపై ముందుగా వెళుతున్న ఆటోని వెనక నుండి ఢీకొట్టాడు. దీంతో తలకి తీవ్ర గాయాలు కావడంతో.. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయమై మృతిని భార్య ఫరీన బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సామాజిక ప్రగతిలో ప్రతి సభ్యురాలు భాగస్వామి కావాలి

## పి డి డిఆర్డి ఏ శ్రీనివాసరావు



కొల్చారం మేజర్ న్యూస్. : కొల్చారం సామాజిక ప్రగతిలో ప్రతి సభ్యురాలు భాగస్వామి కావాలని డి ఆర్ డి ఏ పిడి శ్రీనివాసరావు అన్నారు శనివారం నాడు మండల సమైక్య భవనంలో 16వ వార్షిక మహాసభ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన పి,డి,డిఆర్డిఏ శ్రీనివాసరావు, మహిళా సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ నాలుగు అంశాలను సంఘ సభ్యులకు వివరించారు. ఆర్థిక ప్రగతిలో ఈ సంవత్సరంకుగాను,1 బ్యాంక్ లింకేజ్ 130 శాతం సాధించాల నీ 2.ప్రతి గ్రామ సంఘంలో 0.5% %చీజూఖ% కన్న తక్కువ ఉండాలని, 3 ప్రతి గ్రామంలో సంవత్సరంలో 20 మంది కుటుంబాలు నెలకి 10000 నుండి 30000 వరకు సుస్థిరాదాయం వచ్చేలా వ్యాపారాలను చేయాలని తెలియజేశారు సామాజిక ప్రగతిలో ప్రతి సభ్యురాలు నా మొక్క నా బాధ్యత కార్యక్రమంలో కుల్చారం మండలంలో 7482 మంది సభ్యులతో మొక్కలను నాటించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల సామాజిక అభివృద్ధి కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, డి పి ఎం లు జాన్ కెనడి, ఐబి, ఫామ్ డిపిఎం ప్రకాష్, ఎంపీడీవో కృష్ణవేణి ,ఏపీఎం సుశీల్వా, సీసీలు వెంకటేష్, సబిత, విజయలక్ష్మి, తనుజ, ఐసిడిఐసి సుప్రవైజర్. అకౌంటెంట్ లాస్య, అధ్యక్షురాలు, శ్వేత, మౌనిక, శాంత, అశ్విని, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# 9వ వార్డు కరీం గూడాలో స్పెషల్ డ్రైవ్

## మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, స్పెషల్ డ్రైవ్ లో మున్సిపల్ కమిషనర్ తో పాటు కౌన్సిలర్ కలిసి 9 వ వార్డులో తిరుగుతూ వార్డులో సమస్యలను అడిగి తెలుసుకున్నారు, కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరించారు, సీజన్ వ్యాధులు రాకుండా డిచింగ్ పౌడర్ వార్డు వాసులకు సీజన్ వ్యాధులు గురించి జాగ్రత్తగా వాడు వాసులకు తెలిపారు, ప్రతి ఒక్కరు ఇంటి ముందు శుభ్రంగా ఉంచుకోవాలని మరియు ఇంట్లో కూడా శుభ్రంగా ఉంచుకుంటేనే వార్డులో ఉన్న ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని వర్షాకాలంలో జాగ్రత్త తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు, వాడు ఆఫీసర్ కుమార్, జవాన్ అశోక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిషిక జన్మదిన వేడుకలు




సంగారెడ్డి మేజర్ న్యూస్: జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండల పరిధిలోని మద్రి గ్రామానికి చెందిన మడపతి స్వామి కూతురు రిషిక జన్మదిన వేడుకలను తల్లి దండ్రులు, తాతయ్య, నాన్నమ్మ, పెద్దనాన్న, పెద్దమ్మ, అమ్మమ్మలు, మేనమామలు, బంధువులు కేక్ కట్ చేసి రిషిక మొదటి సంవత్సర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జన్మదిన వేడుకలకు విచ్చేసిన వారికి భోజనం వడ్డించి అందరిని అలరించారు. ఈ జన్మదిన వేడుకలలో బంధువులు, ఫ్రేండ్స్, గ్రామస్థులు పాల్గొని రిషిక (చిన్నారి)ని ఆశీర్వాదించారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు

**సిపి అనురాధ**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మైనర్ డ్రైవింగ్ వల్ల ఎంతోమంది పిల్లలు చనిపోవడం క్షతగాత్రులు కావడం జరుగుతుందని సిపి అనురాధ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవరూ పూరించలేరన్నారు. మైనర్ డ్రైవింగ్ వల్ల సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్, పట్టణాలలో మరియు గ్రామాలలో కూడా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది క్షతగాత్రులైనారని పేర్కొన్నారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారికి, వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మరియు ట్రాఫిక్ సిబ్బంది, స్కూల్లలో కాలేజీలలో విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు సూచించారు.ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడే బాధపడే వలసి వస్తుందని అన్నారు .చిన్నప్పటినుండి అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు ఏర్పడుతుందన్నారు.

మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని అన్నారు.

## ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే జీఓను ఉపసంహరించుకోవాలి

**టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ర్యాకం మల్లేశం**



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : ప్రాథమిక విద్యా వ్యవస్థను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ర్యాక%శీ% మల్లేశం శనివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ అన్నారు .ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసేలా ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన రేషలైజేషన్ జీవో ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఉన్నత పాఠశాలల మాదిరిగానే ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక ఉపాధ్యాయుని మరియు ఒక ప్రధానోపాధ్యాయున్ని కేటాయించాలన్నారు.సింగిల్ లేదా డబుల్ టీచర్ల పాఠశాలల వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని కోరారు.

30 మంది విద్యార్థులకుఒక టీచర్ ను మాత్రమే కేటాయించడం వల్ల పాఠశాలలో విద్యాబోధన కుంటుపడుతుందని అవేదన వ్యక్తం చేశారు.పరిమిత సంఖ్య గల ఉపాధ్యాయులు పాఠశాల కార్యక్రమాలు మరియు విద్యా బోధన చేయడం ఏ విధంగా సాధ్యమవుతుందో రాష్ట్ర విద్యా అధికారులే చెప్పాల్సి ఉంటుందన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని కోరుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గిస్తూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యను దూరం చేసి వారికి పూర్తిగా అన్యాయం చేస్తుందన్నారు. విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని 1:15 వుండే విధంగా రేషలైజేషన్ రూల్స్ సవరించాలన్నారు. అసలు విద్యార్థుల నిష్పత్తి ప్రకారం కాకుండా తరగతుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను కేటాయించినప్పుడే ప్రాథమిక విద్యా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు.ఈ ఉత్తర్వులు అమలు చేస్తే సజావుగా నడిచే పాఠశాలలు కూడా కుంటుపడతాయన్నారు. ప్రతి పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు ఒక ప్రధానోపాధ్యాయుల్ని కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండలం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టి పి టి ఎఫ్) అధ్యక్షులు అందె రామచంద్రం , అక్బర్ పేట్ -భూంపల్లి మండలం అధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్ జిలా కార్యదర్శి ర్యాకం మల్లేశం, రాజయ్య, జిల్లా కౌన్సిలర్ నాగరాజు,రవిశేఖర్, దయాసాగర్ ఉన్నారు.

## వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలు - 2024

సంచాలకులు, వికలాంగుల వయో వృద్దులు మరియు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ, హైదరాబాదు వారి ఆదేశానుసారము అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం (ఐడిఓపి) 2024 సందర్భముగా ప్రముఖ/అత్యుత్తమ వయో వృద్దులు మరియు నిరుపేద సీనియర్ సిటిజన్లకు (విశిష్ట సేవలందించడంలో నిమగ్నమైన అర్హులైన సంస్థలకు రాష్ట్ర స్థాయి అవార్డులు అందజేయడం కోసం అర్హులైన వయో వృద్దులు మరియు సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానించనైనది. పూర్తి వివరముల కొరకు (అవార్డు క్యాటగిరరీలు %ు% సబ్ క్యాటగిరరీలు అర్హతలు, దరఖాస్తు విధానం, క్యాలండర్ అప్ యాక్టివిటీస్ %ు% అప్లికేషన్ నమూనా) (www.wdsc.telangana.gov.in) వెబ్ సైట్ నందు పొందగలరు. పూర్తి చేసిన దరఖాస్తుకు సంబందిత ధ్రువ పత్రాలు జతపరిచి తేది. 25-09-2024, సాం౹౹ 05:00 గంటల లోపుగా సంచాలకుల వారి కార్యాలయము, వికలాంగుల వయో వృద్దులు మరియు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ, గ్రౌండ్ ఫ్లోర్, వికలాంగుల సంక్షేమ భవన్, నల్గొండ క్రాస్ రోడ్ బస్ స్టాండు ప్రక్కన, మలక్ పెట్, హైదరాబాదు 500036 చిరునామాకు అందేలా సమర్పించాలి. ఏదైనా ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652394751, 040-245590480 ను సంప్రదించవలెను.సూచన: నిర్ణీత తేదీలోగా ఒరిజినల్ దరఖాస్తు పారాలను పైన తెలిపిన కార్యాలయములో సమర్పించని యెడల, అట్టి దరఖాస్తులు తిరస్కరించబడును. జిల్లా సంక్షేమ అధికారి లత తెలిపారు.

## సీపీని మర్యాద పూర్వకంగా కలిసిన డిఎంహెచ్ఓ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి నూతన డిఎంహెచ్వో డాక్టర్ పట్ల శ్రీనివాస్ శనివారం రోజున పోలీస్ కమిషనర్ అనురాధ ను కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్య సేవల గురించి డిఎంహెచ్వో ను పోలిస్ కమీషనర్ అడిగి తెలుసుకున్నారు.

## భూ సమస్యల పరిష్కరణకై ప్రజావాణిని ఉపయోగించుకోండి

**: తహసిల్దార్ విజయలక్ష్మి**



తూప్రాన్ : మేజర్ న్యూస్ :- తూప్రాన్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణి ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల తహసిల్దార్ విజయలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ప్రజావాణి లో ఆర్జీలు ఇవ్వొచ్చని ఎలాంటి సమస్యలైనా భూ సమస్యలు , ఫిర్యాదులైన చిన్న చిన్న సమస్యలు అని ఇలాంటివైనా సామాజిక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిష్కారం చేసినందుకు ప్రజావాణి లో భూ సమస్యలపై ఉపయోగించుకొనడానికి ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తూప్రాన్ మండల తహసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. అదేవిధంగా తూప్రాన్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఒకవేళ మండలంలోని ప్రజావాణి కార్యక్రమంలో కానీ సమస్యలు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్ కార్యాలయంలో వెంటనే పరిష్కారం అయితదని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొంటారని అన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం తప్పదు



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : దుబ్బాక నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన దివంగత నేత ముత్యం రెడ్డి కుమారుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ నాయకులకు తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుదర్శన్ శనివారం రోజున మండల కేంద్రము లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు.వ్యక్తి గతంగా ఏమైనా ఉంటే గ్రామ నడిబొడ్డున చర్చకు సిద్ధమని సవాలు చేశారు. ప్రజల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఉనికి పోతుందనే అక్కసుతోనే గ్రామానికి చెందిన నాయకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తూ నోటికి వచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలని సూచించారు.రైతులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలని తెలిపారు.రైతు రుణ మాఫీ చేయడానికి ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో కృషిచేస్తున్నారని తెలిపారు.ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు.ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషనర్ ప్రసాద్ రావు ని కలిసిన బిహెచ్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : మెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రసాదరావు ను మర్యాదపూర్వకంగా బీహెచ్ఈఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ ప్రధాన కార్యదర్శి దేవా అర్జున్ శవివారం ఆయన నివాసంలో కలిశారు ఈ సందర్భంగా పార్లమెంట్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రసాదరావు వారితో బిహెచ్ఇఎల్ సమస్యలు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన ఎలాంటి పరిష్కార పరిష్కారం కానీ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ మాజీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతకు అండగా 27న నంగునూర్ వేదికగా బీఆర్ఎస్ పోరాటం

- రుణమాఫీ, రైతు బంధు, పంట బోనస్ కోసం ప్రభుత్వాన్ని నిలదీత.
- పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపు.
- రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వదిలిపెట్టబోమని హెచ్చరిక..

ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రుణమాఫీ, రైతు బంధు, పంటలకు బోనస్ ప్రకటించాలనే డిమాండు తో ఈ నెల 27 న నంగునూరు లో నిర్వహించే ధర్నాకు రైతులు, నాయకులు తరలి రావాలనీ ఎమ్మెల్యే శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.సన్నాహక ఏర్పాట్ల గురించి రైతులు, పార్టీ నాయకులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. రుణమాఫీ కాక జిల్లాలో ఎంతో మంది రైతులు ఆందోళన చెందుతున్నారని వారికి అండగ నిలవాల్సిన అవసరం ఉందని ముక్తకంఠంతో అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రైతులకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల ఋణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామని మాట తప్పిందన్నారు. తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి మొత్తం చేసినట్లు డబ్బా కొట్టుకుంటుందన్నారు. రైతుల నెత్తిన వడ్డీ మోపి మరింత అప్పుల పాలు చేస్తున్నారన్నారని ఆరోపించారు.31 రకాల కొర్రీలు పెట్టి లబ్ధిదారుల సంఖ్యలో కోతలు విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఋణమాఫీ విషయంలో సీఎం ఒక మాట, మంత్రి ఒక మాట మాట్లాడుతున్నారని, ఈ వ్యాఖ్యలు రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. రైతు భరోసా అని చెప్పి వానాకాలం ముగుస్తున్నా దిక్కు లేదన్నారు. పంట పెట్టుబడి సాయం అందక రైతులు కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నరు. కెసిఆర్ సీఎంగా ఉన్నపుడు ఇప్పటికే రైతు బంధు ఇచ్చి పంటకు భరోసానిచ్చారని గుర్తు చేశారు. రైతులకు బోనస్ ను ఒక బోగస్ చేసిందన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తాని ఎన్నికల్లో హామీ లు ఇచ్చి ఇప్పుడు సన్నాలకు మాత్రమే అని చేతులు దులుపుకుందన్నారు. రుణమాఫీ చెయ్యక, రైతు బంధు ఇవ్వక, బోనస్ అందించక రైతుల పాలిట కాంగ్రెస్ కర్కశంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతులు, రైతు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నంగునూరులో చేస్తున్న నిరసన సెగ ప్రభుత్వానికి తగలాలన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రుణమాఫీ, రైతు బంధు, పంటలకు బోనస్ ఇప్పించే వరకు ప్రభుత్వంపై నిర్విరామ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# మరమతుల కారణంగా నేడు విద్యుత్ నిలిపివేత

- విద్యుత్ ఏఈ యాసిన్ అలీ



రేగోడు సూర్య -మేజర్ న్యూస్: నేడు22వ తేదీ ఆదివారం మరమతుల కారణంగా విద్యుత్ నిలిపివేయబడుతుందని శనివారం రేగోడు మండల విద్యుత్ ఏఈ యాసీన్ అలీ తెలిపారు. ఏఈ మాట్లాడుతూ మండల కేంద్రమైన రేగోడు తో పాటు మర్పల్లి, కొత్వాల్ పల్లి, జగిర్యాల గ్రామాలకు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

# సన్మానాలు బాధ్యతలను పెంచుతాయి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ది బెస్ట్ ఎడ్యుకేటర్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ అవార్డు ను ఇటీవల హైదరాబాద్ లోని షాపూర్ నగర్ శుభం హోటల్లో పొందిన జిల్లా కేంద్రంలోని దుర్గా శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరెస్పాండెంట్ మిద్దెల యాదగిరిని పాఠశాల పేరెంట్ ,ఆర్ వన్ న్యూస్ రాష్ట్ర అధ్యక్షుడు , సెక్రెటేరియట్ పి ఆర్ ఓ సాతర్ల మహేష్ పాఠశాల ఆవరణలో శనివారం రోజున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విలువైనదని అన్నారు. నిస్వార్థ%శీ%గా విద్యా సేవ చేస్తూ 33 సంవత్సరాలనుండి ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దడం గర్వించదగ్గ విషయమని అన్నారు.సన్మానాలు ,అవార్డులు మరి%శీ%త బాధ్యతను పెంచుతాయని సన్మాన గ్రహీత అన్నారు.జీవితమే విద్యా సేవకు అంకితం చేస్తానని తెలిపారు .విద్యను అభ్యసించి సమాజంలో మంచి భావి భారత పౌరులుగా రాణించిన వారిని చూసి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయునికి కలిగే సంతృప్తికి హద్దు ఉండదని అన్నారు.

# యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు సైన్స్ మేళా 2024 ను ఈనెల 28 న సైన్స్ మేళా ఉదయం 11 గంటలకు స్థానిక టిటిసి భవన్ లో నిర్వహించబడుతుందని జిల్లా యువజన క్రీడా శాఖాధికారి జయదేవ్ ఆర్య శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు స్థానిక విపంచి కళానిలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. సైన్స్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు ఈనెల 26 తేదీ లోపు వారి వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనే అభ్యర్థులు ఈ నెల 28 లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. స్త్రీ, పురుషులకు వేరు వేరు విభాగాలలో పోటీలు నిర్వహించబడతాయని అన్నారు.సైన్స్ మేళా ఇన్నోవేషన్ ఇన్ అప్రోచ్ ,, క్వాలిటీ ఆఫ్ ప్రజెంటేషన్ ,, ఇంపాక్ట్ ,, మ్యాతమేటిక్,, సాంస్కృతిక పోటీల్లో భాగంగా జానపద నృత్యం గ్రూపు జానపద పాటలు గ్రూపుల వారిగా అలాగే జానపదం నృత్యం జానపద పాటలు వ్యక్తిగతంగా కూడా పాల్గొనవచ్చునని తెలిపారు. లైఫ్ స్కిల్స్ కాంపోనెంట్ పోటీల్లో భాగంగా పోయెట్రీ,, స్టోరీ రైటింగ్,,ప్రకటనలు,,పెయింటింగ్ విభాగాలు,, యువకీర్తి విభాగంలో హ్యాండీక్రాఫ్ట్ టెక్స్టైల్,, ఆగ్రో ప్రొడక్ట్స్ అంశాలపై కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఆసక్తిగల యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మార్గదర్శకాలను అనుసరిస్తూ పోటీలలో ప్రథమ స్థానం పొందిన ఒక జట్టును జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపబడుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన వారు జాతీయ స్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. 15 నుండి 29 సంవత్సరాల వయసు లోపు వారు పోటీలలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు.సంబంధిత శాఖ నుండి జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రాన్ని లేదా ఎస్ఎస్సి మెమోను సమర్పించాలని , సిద్దిపేట జిల్లా నివాసి అయి ఉండాలని ,ఆధార్ కార్డు జిరాక్స్ ,మూడు పాస్పోర్టు సైజ్ ఫోటోలు సూచించిన తేదీల లోపు అందజేయాలని సూచించారు.పూర్తి వివరాలకు 7780 577861 నెంబర్ను సంప్రదించాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలోని పొమ్యానాయక్ తండ కి చెందిన మోహన్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శనివారం బాధితునికి అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో వారి వెంట శంకర రాథోడ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తుంది

: మండల అధ్యక్షుడు శేషారెడ్డి



అల్లాదుర్గం, మేజర్న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందని ఆ పార్టీ అల్లాదుర్గం మండల అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి అన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికే పెట్టపీట వేస్తోందని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగమైన రూ.500కే గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు మండల పరిధిలోని శనివారం ఆయా గ్రామాలలో నిర్వహించిన సమావేశంలో పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ.. రేషన్ కార్డు ప్రతిపాదికన లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందుతాయని చెప్పారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోర్ రాజనర్సింహా కూడా ప్రత్యేక చొరవ తీసుకొని పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా చూస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరాం, బాలకిషన్, మహేష్, సాయిరెడ్డి, వెంకటేశం, గోపాల్ రెడ్డి, సాయిలు, సంజీవరెడ్డి, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కంకర క్రషర్లు క్వారీల అనుమతులను రద్దు చేయండి

రాష్ట్ర ముఖ్యమంత్రినీ కలిసి విన్నవించిన రాళ్లకత్వ గ్రామస్తులు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంకర క్రషర్లు క్వారీలను రద్దు చేయాలని కోరుతూ గ్రామస్తులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కంకర క్రషర్లు క్వారీల మూలంగా రాళ్లకత్త తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిన్నాయని వాపోయారు. పేలుళ్లతో ఆందోళన వ్యక్తం చేశారు. కంకర క్రషర్లు క్వారీల ఏర్పాటును నిరసిస్తూ రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. సర్వే నెంబర్ 286 ప్రభుత్వ అసైన్డ్ భూములను రైతులకు కేటాయించడం జరిగిందని వాటిని సైతం కంకర క్రషర్లు, క్వారీలు ఏర్పాటు చేస్తూ తీవ్ర నష్టానికి గురి చేస్తున్నారని దీంతో చెరువులు కుంటలు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్రషర్ల ఏర్పాటు వద్దంటూ గతంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో తెలిపిన కూడా అందుకు విరుద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తక్షణమే క్వారీ, కంకర క్రషర్ల ఏర్పాటు చర్యలను రద్దు చేసేలా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి రాళ్లకత్వ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామస్తులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# హైదరాబాదులో 13 నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ సదస్సు




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ యువతీ, యువకులలో ఏర్పడే క్యాన్సర్ వ్యాధులకు సంబంధించిన అంశాలు, ఎదుర్కొనే సమస్యలు, వారికి చికిత్స ఇవ్వడానికి అందుబాటులోనికి వచ్చిన అత్యాధునిక క్యాన్సర్ చికిత్సా పద్దతులను నిశితంగా పరిశీలించడం, పరిశోధించడం, అవగాహన కలిపించడం కోసం ఏర్పాటు చేయబడిన స్వచ్ఛంద సంస్థ. ఇండోర్ కేంద్రంగా పని చేసే టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ లో పలువురు క్యాన్సర్ నిపుణులు, సామాజిక శాస్త్ర నిపుణులతో పాటూ పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భాగస్వాములుగా ఉన్నారు. టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ లలో వచ్చే క్యాన్సర్ కు సంబంధించిన అంశాలపై చర్చించడానికి, వాటికి అవగాహన కలిపించడానికి ఏటా నిర్వహించే జాతీయ కాన్ఫరెన్స్ ను ఈ సంవత్సరం హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. 13 వ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ పేరుతో హైదరాబాదులో 21-22 సెప్టెంబర్ లలో రెండు రోజుల పాటూ నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్ లో దేశం నలుమూలలనుండి వచ్చిన క్యాన్సర్ స్పెషలిస్టులు, కాన్సర్ సర్వైవర్స్ లతో పాటూ పలువురు వైద్య నిపుణులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ కాన్ఫరెన్స్ ను మెడికల్ ఆంకాలజీ ఫోరం, టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కాన్ఫరెన్స్ ను నేటి ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డా. యన్ బీరప్ప, డైరెక్టర్, నిమ్స్ ప్రధానఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వళన ద్వారా ప్రారంభించారు. వీరితో పాటూ డా. లిజా రాజశేఖర్, డీన్, నిమ్స్, హైదరాబాదు వారు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా డా. బీరప్ప మాట్లాడుతూ ఒకప్పుడు క్యాన్సర్ అంటే ఎంతో భయం ఉండేదని ముఖ్యంగా టీనేజ్ లోనికి అడుగుపెడుతున్న యువతీ, యువకులలో క్యాన్సర్ వచ్చిందంటే జీవితాంతం వారు భాదపడాల్సి రావడం లేదా ఇబ్బందులు ఎదుర్కొనడం జరిగేదని వివరించారు. శస్త్ర చికిత్స చేయాల్సి వస్తే తీసివేసిన అవయవాల లోపంతో ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చేదని తెలిపారు. అయితే ఈ రోజు అలాంటి పరిస్థితి లేదని ఎంతో ఆదునికమైన కీమో థెరపీ, రేడియేషన్ థెరపీ లాంటి చికిత్సా పద్దతులు అందుబాటులోనికి వచ్చాయని తద్వారా అత్యంత పిన్న వయస్సులోనే క్యాన్సర్ భారిన పడిన యువతీ, యువకులు దీర్ఘకాలం స్వాంతనతో జీవించే పరిస్థితులున్నాయని అన్నారు. అనంతరం డా. రఘునందరావు, పాట్రన్, మెడికల్ ఆంకాలజీ ఫోరం మాట్లాడుతూ పిన్న వయస్సులో క్యాన్సర్ వచ్చినవుడు ఏర్పడే సమస్యలను పరిష్కరించేటవుడు పలు అంశాలను గుర్తు పెట్టుకొని చికిత్స అందించాల్సి వస్తుందని చెప్పారు. చివరగా డా. హేమంత్ మల్హోత్రా, పాట్రన్, టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ మాట్లాడుతూ యవ్వనంలో అవుడవుడే జీవితంపై ఎన్నో ఆశలతో జీవనాన్ని ఉత్సాహంగా ముందుకు తీసుకొని వెళ్తున్న వేళలో క్యాన్సర్ బారిన పడితే వారిలో ఏర్పడే మానసిక సంక్షోభాన్ని తాను చూసిన సందర్భాలను గుర్తు చేసుకొన్నారు. అవుడే పెళ్లి చేసుకొన్న 22, 23 ఏళ్ల యువకుడు క్యాన్సర్ వ్యాధిగ్రస్థుడుగా తేలితే అతని కుటుంభం పరిస్థితి, వారు రోగిని కాపాడుకోవడానికి పడే తాపత్రయం, వారిలో సదరు వ్యాధిగ్రస్థుడు భవిష్యత్తు జీవితంపై తలెత్తే సందేహాలు చూసిన తర్వాత ఇలాంటి వారి కోసం ప్రత్యేకంగా చికిత్సా విధానాలు అవసరమని తెలియజేయడానికి తాము టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. వీరితో పాటూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. కల్నల్ ప్రకాష్ చితాల్కర్, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ - డా. సదాశివుడు గుండేటి, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మెడికల్ ఆంకాలజిస్టు, నిమ్స్ - డా. కృఎష్ణ మోహన్, కాన్ఫరెన్స్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు మెడికల్ ఆంకాలజిస్టు, బసవతరాకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ లతో పాటూ రెండు తెలుగు రాష్ట్రాలు, దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పలువురు క్యాన్సర్ చికిత్స నిపుణులు (ఆంకాలజిస్టులు) పాల్గొన్నారు.

# సఫారీ కిడ్ ప్రీస్కూల్ రెండో కేంద్రం ప్రారంభం

## నగరంలో మరింత విస్తరణ





హైదరాబాద్, మేజర్ న్యూస్: చిన్న పిల్లల విద్యారంగంలో అంతర్జాతీయ బ్రాండ్ అయిన సఫారీ కిడ్ ప్రీస్కూల్ అండ్ డేకేర్ హైదరాబాద్లోని బంజారాహిల్స్ ప్రాంతంలో తన రెండో కేంద్రాన్ని ప్రారంభించింది. భారతదేశం అంతటా ప్రపంచ స్థాయి పిల్లల విద్యను అందించాలనే సఫారీ కిడ్ మిషన్ లో ఈ విస్తరణ ఒక ముఖ్యమైన భాగం. 2005లో సిలికాన్ వ్యాలీలో స్థాపించిన సఫారీ కిడ్ అమెరికా, కెనడా, భారతదేశాలలో 50కి పైగా కేంద్రాలను కలిగి, ఈ రంగంలో అంతర్జాతీయ నాయకత్వ స్థానానికి ఎదిగింది. శనివారం

బంజారాహిల్స్ లో సఫారీ కిడ్ రెండో కేంద్రాన్ని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రారంభించారు. నగరంలోని పిల్లల మెదళ్లను తీర్చిదిద్దడంలో నాణ్యమైన ప్రాథమిక విద్యకు ఉండే ప్రాధాన్యంపై ఒవైసీకి ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబించింది. హైదరాబాద్ నగర వాసిగా, పిల్లలకు మెరుగైన విద్యావకాశాలు పెంపొందించేం దుకు పెరుగుతున్న నిబద్ధతను ఒవైసీ మద్దతు హైలైట్ చేస్తుంది. ఈ విస్తరణ సందర్భంగా సఫారీ కిడ్ ఇండియా ఛైర్మన్ జితేంద్ర కర్సన్ మాట్లాడుతూ,మా రెండో కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా హైదరాబాద్ నగరంలో మా ఉనికిని మరింత బలోపేతం చేయడానికి ఎంతగానో సంతోషిస్తున్నాము. ఈ విస్తరణ ఈ ప్రాంతం పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అత్యున్నత నాణ్యత కలిగిన ప్రారంభ బాల్యవిద్య ను మరిన్ని కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావాలని మేము నిశ్చయించుకున్నాం అన్నారు. వినూత్నమైన, చక్కటి ప్రీస్కూల్ విద్య కోసం తల్లిదండ్రుల నుంచి పెరుగుతున్న డిమాండును చూస్తున్నందున మా అభివృఎద్ధి వ్యూహంలో హైదరాబాద్ ఒక కీలక భాగమైంది. బంజారాహిల్స్ లో కొత్త శాఖను ప్రారంభించడం ద్వారా, మేము సమాజంలో మమ్మల్ని మరింత నిమగ్నం చేసుకుంటున్నాము. జీవితకాల విజయానికి వునాది వేసే సుసంపన్నమైన, పరివర్తనాత్మక అనుభవాన్ని పిల్లలకు అందిస్తున్నామని చెప్పారు. ఈ ప్రాతానికి సఫారీ కిడ్ ఇస్తున్న ప్రాధాన్యాన్ని కర్సన్ మరింత వివరించారు. హైదరాబాద్ లో మా కొత్త కేంద్రం నగరంలో మా విస్తృఎత విస్తరణకు ప్రారంభం మాత్రమే. ఇక్కడ బలమైన ఉనికిని స్థాపించడానికి, ప్రాథమిక అంశాలను బోధించడమే కాకుండా సృఎజనాత్మకత, భావోద్వేగ మేధస్సు, విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించే మా ప్రపంచ స్థాయి విద్య నుంచి హైదరాబాద్ పిల్లలు ప్రయోజనం పొందేలా చూడటానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోక్సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం నాకు ఎప్పుడూ ఒక ప్రధాన ప్రాధాన్యం. సఫారీ కిడ్ లాంటి అంతర్జాతీయ గౌరవం పొందిన బ్రాండ్.. తన ఎదుగుదలకు హైదరాబాద్ ను ఎంచుకోవడం చూసి నేను సంతోషిస్తున్నాను. సృఎజనాత్మక, ప్రపంచ స్థాయి ప్రారంభ విద్యను అందించడంలో వారి నిబద్ధత నగరంలో మేము పెంపొందించాల నుకుంటున్న విలువలకు అనుగుణంగా ఉంటుంది అన్నారు. అంతర్జాతీయ ప్రతిభకు, పెట్టుబడులకు హైదరాబాద్ కేంద్రంగా అభివృఎద్ధి చెందుతున్నందు న, మన ప్రాంతానికి వారి నైపుణ్యాన్ని తీసుకురావడానికి, మన పిల్లలకు అందుబాటులో ఉన్న విద్యావకాశాలను మరింత పెంచడానికి మరిన్ని గ్లోబల్ బ్రాండ్లకు మద్దతు ఇవ్వడానికి, ప్రోత్సహించడానికి నేను ఎప్పుడూ ఎదురు చూస్తున్నాను అని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆనం మీర్జా, హనా రెహ్మాన్ బేగ్, నౌషాబా ఫారూఖీ వంటి ప్రఖ్యాత ఇన్ఫ్లుయెన్సర్లు , ఇరాన్ కాన్సులేట్ జనరల్ మోసిన్ మొఘదామి, వేణు రాచకొండ (శ్రీ కృఎష్ణ సిల్క్స సీఈఓ), అమీర్ జావేద్ (ఐవైసీ తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ చైర్మన్) వంటి ప్రముఖులు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

# రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గోపాల్‌కు శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మణ సంఘం నాయకులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా నూతనంగా నియమించబడ్డ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం జి గోపాల్ ని అయన నివాసం జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్ కాలనీలో ఆలూరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన బ్రాహ్మణ సంఘం నాయకులు ముంగపతి రావు, వక్కలంక శ్రీనివాసరావు , దడిగం సుధాకర్ శర్మా , ప్రమోద్ కొటారు , సీతారామయ్య , చిరువోలు మురళి , ధర్మ తేజ , సాయి శర్మలు. పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మెక్సరోసా, సమకాలీన ట్విస్ట్‌తో ప్రామాణికమైన మెక్సికన్ రుచులు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; మెక్సికన్ వంటకాల యొక్క ఆకర్షణీయమైన, ప్రామాణికమైన రుచులను సొగసైన, శక్తివంతమైన భోజన అనుభవంతో మిళితం చేసే సరికొత్త కలినరీ గమ్యస్థానం గా మెక్సరోసా శనివాతం జుబ్లీహిల్స్ లో అధికారికంగా తన తలువులు తెరిచింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ప్రారంభోత్సవ కార్యక్రమం లో, ప్రతి వంటకాన్ని సమున్నతం చేసే ఆధునిక మలువుతో సాంప్రదాయ మెక్సికన్ ఆహారం యొక్క గొప్పతనాన్ని వేడుక జరుపుకునే ప్రత్యేకమైన గ్యాస్ట్రోనమిక్ ప్రయాణాన్ని అతిథులకు పరిచయం చేసింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక లీనమయ్యే అనుభూతిని అందించింది, శక్తివంతమైన రంగుల కలయిక, జాగ్రత్తగా ఎంపిక చేసిన సంగీతం, స్టార్ ఆఫ్ ది ఈవినింగ్ గా నిలిచిన మెక్సరోసా యొక్క వినూత్నమైన మరియు ఆహ్లాదకరమైన మెనూ ద్వారా ప్రజలను మెక్సికో తీరాలకు తీసుకువెళ్ళింది. మెక్సికన్ సంప్రదాయాల ద్వారా ప్రేరేపించబడిన ఆహ్లాదకరమైన కాక్టెయిల్ల నుండి తాజా, అధిక-నాణ్యత పదార్థాలు, సమయానుకూలమైన సాంకేతికతలతో రూపొందించిన వంటకాల వరకు, మెక్సరోసా అసమానమైన భోజన అనుభవాన్ని అందజేస్తానని హామీ ఇచ్చింది.

రెస్టారెంట్ ప్రారంభం గురించి మెక్సరోసా ప్రతినిధి టి ఆదిత్య రెడ్డి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, మెక్సరోసాను హైదరాబాద్కు పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. మా లక్ష్యం కేవలం భోజనం కంటే ఎక్కువ అందించడమే-మెక్సికో యొక్క గొప్ప రుచులు, శక్తివంతమైన సంస్కృఎతి ద్వారా ప్రజలను ఒకచోట చేర్చే అనుభవాన్ని మేము సృఎష్టించాలనుకుంటున్నాము. ఆహారం నుండి ఆహార్యం వరకు సూక్ష్మ అంశాల పట్ల కూడా అధిక శ్రద్ధ వహించి , అతిథులు శాశ్వతమైన జ్ఞాపకాలను సొంతం చేసుకోగలరని నిర్ధారిస్తూ ఆలోచనాత్మకంగా రూపొందించబడింది.. అని అన్నారు.

సృఎజనాత్మకత, ఆతిథ్యం, సమాజం, పర్యావరణ పరిరక్షణ పై మెక్సరోసా దృఎష్టి దాని విధానంలో స్పష్టంగా కనిపిస్తుంది. మెక్సికన్ వంటకాల యొక్క ప్రామాణికతకు కట్టుబడి ఉంటూనే దాని మెనూ, పర్యావరణాన్ని ఆవిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దాని సమకాలీన ప్రదర్శన, స్వాగతించే వాతావరణం, అసాధారణమైన ఆతిథ్యం పట్ల నిబద్ధతతో, మెక్సరోసా నగరంలో మరెవ్వరూ ఇవ్వలేనట్టి భోజన అనుభవాన్ని అందిస్తుంది.

# జెమినీ టీవీలో సరికొత్త ధారావాహిక నువ్వే కావాలి ఈ నెల 23 నుంచి ప్రారంభం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాజా.. ఒక ప్రభుత్వ ఉద్యోగి..! బాబాయి చేసిన మోసంతో ఆస్తి, డబ్బు, ఇల్లు పోగొట్టుకుని, దానికి కారణం అమాయకుడైన తన తండ్రి అని భావించి.. అట చిన్నానా మీద, ఇటు కన్న తండ్రి మీద ద్వేషం పెంచుకుని బ్రతుకుతుంటాడు. అక్షయ కాలేజ్ లో గోల్డ్ మెడలిస్టు..! ఏది ఆలోచించకుండా అందరికి సహాయం చేస్తుంది. ఎన్నో బాధలు ఉన్నా ఆమెకు కుటుంబం అంటే పంచప్రాణాలు. కుటుంబమే వద్దు అనుకుంటున్న అబ్బాయి, కుటుంబమే సర్వస్వం అనుకుంటున్న అమ్మాయికి దెగ్గరైతే ఏమవుతుంది? తప్పక చూడండి... మన జెమినీ టీవీ లో సరికొత్త ధారావాహిక నువ్వే కావాలి. ఈనెల 23 నుంచి ప్రారంభం.... సోమవారం నుంచి శనివారం వరకు. సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు ప్రసారం చేయనున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు.

# ఈనెల 28న మెదక్‌లో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు...

## ఇందిరాగాంధీ స్టేడియం, పీఎన్ఆర్ స్టేడియంలో క్రీడాపోటీల నిర్వహణ

## మెదక్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వై.దామోదర్‌రెడ్డి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రాధాన్యతనిస్తూ ఈనెల 28వ తేదీన జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం, పీఎన్ఆర్ స్టేడియంలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, కీరడల శాఖ అధికారి వై.దామోదర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా స్థాయి యువజనోత్సవాలకు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఈనెల 28న ఉదయం 10 గంటల నుంచి జిల్లా కేంద్రం మెదక్‌లోని ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించే క్రీడలకు 15 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే సాంస్కృతిక విభాగం పోటీలను ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వివరించారు. క్రీడలకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... జానపద నృత్యం (బృందం) (ఫోక్ డాన్స్ (గ్రూప్), జానపద నృత్యం (వ్యక్తిగత/సోలో) (ఫోక్ డాన్స్ సోలో ), జానపద గీతాలు (బృందం) (ఫోక్ సాంగ్ (గ్రూప్), జానపద గీతాలు (వ్యక్తిగత / సోలో) (ఫోక్ సాంగ్ సోలో), అలాగే. హస్తకళలు, వస్త్రం, ఆర్గో ఉత్పత్తులు, కథా రచన, పెయింటింగ్, డిక్లమేషన్/ఎల్యుకేషన్ పోటీలను స్థానిక పీఎన్?ఆర్? ఇండోర్? స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రీడలు ఆయా మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని..ప్రథమ స్థానంలో గెలుపొందిన ఒక జట్టును జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందని... రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికైన వారు 2025 జనవరి 12వ తేదీ నుంచి 2025 జనవరి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని దామోదర్?రెడ్డి తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనే వారి అర్హతలు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే యువతీ యువకులు మెదక్ జిల్లా నివాసులుఅయి ఉండి వయస్సు పోటీ నిర్వహించు తేదీ నాటికీ 15 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని..గత మూడు సంవత్సరాల్లో నిర్వహించబడిన జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొన్న యువతీ, యువకులు లేదా గ్రూపులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అనర్హులని ఆయన వివరించారు. క్రీడల్లో అర్హులైన వారు పాల్గొనదల్చినట్లయితే మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు. సామూహిక ప్రదర్శనల ఫొటోలు, జానపద నృత్యం (బృందం) వారు ఒక్కో బృందంలో 10 మంది మాత్రమే ఉండాలని. ప్రదర్శనలో జానపద నృత్యలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాల్సిందిగా.ప్రదర్శనకు 15 నిమిషాల సమయం మాత్రమే ఉంటుందన్నారు. అలాగే జానపద నృత్యం (వ్యక్తిగత/సోలో)లో ఒక్కో బృందంలో 5 మంది మాత్రమే పాల్గొనాలని.ప్రదర్శనలో జానపద నృత్యాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాలని... ప్రదర్శనకు 15 నిమిషాలు సమయం మాత్రమే ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జానపద గీతాలు (బృందం) ఒక్కో గ్రూపులో 10 మంది మాత్రమే ఉండాలని.ప్రదర్శనలో జానపద గేయాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండటంతో పాటు సినిమా పాటలకు అనుమతిలేదని తెలిపారు. జానపద గీతాలు (వ్యక్తిగత/ సోలో) ఒక్కో బృందంలో 5 మంది మాత్రమే ఉండాలనిప్రదర్శనలో జానపద గేయాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాల్సిందిగా సినిమా పాటలు అనుమతించబడవని తెలిపారు.దీంతో పాటు గ్రూపు విభాగాల్లో యువతీ యువకులు పాల్గొనవచ్చని వాయిద్య పరికరాలు పోటిలో పాల్గొనే కళాకారులు వెంట తీసుకురావాల్సిందిగా లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారికి ఉచితంగా మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్?రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన కళాకారులు, యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# గ్రామ మాజీ సర్పంచ్‌కు మరియు మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడికి ఘనంగా సన్మానించిన గ్రామ ప్రజలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని మోరగ్గ గ్రామంలో శనివారం నాడు గ్రామ.మాజీ.సర్పంచ్ పార్వతమ్మ పీరయ్య,గారికి మరియు. రాయికోడ్ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అంజి. ముదిరాజ్ .గారికి గ్రామ ప్రజలు పెద్దలు గ్రామ యూత్ సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది.గ్రామంలో గత ఐదు సంవత్సర కాలంలో గ్రామంలో అబివృద్ధి చేపట్టిన ప్రతి వార్డులో డ్రైనేజ్ మురికి కాల్వలు మరియు సీసీ రోడ్లు నిర్మాణం ప్రతి వార్డులో వేయించడం జరిగింది వారు చేసిన మంచి అబివృద్ధి పనులను చేసినందుకు గ్రామ ప్రజలు యూత్ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,మాజీ సర్పంచ్ పార్వతమ్మ.పీరయ్య,రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్. పి.అశోక్, వడ్ల సంగమేశ్వర్, పి.అంజి, నవీన్.పటేల్.సంతు.రాజు.శేఖర్.బత్తిని శివ. బ్యాగరి.భాను. తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణం పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శనివారం మానుర్, నాగాల్ గిద్ద,మరియు నారాయణఖేడ్ మండలాలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీని ఉపయోగించుకోవాలి ఒకవేళ ఏ ఆసుపత్రిలోనైనా ఆరోగ్యశ్రీ సేవలు లేదు అంటే నా దృష్టికి మరియు మీ గ్రామ నాయకుల దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరుతున్నాం ఏ హాస్పిటల్లో ఆరోగ్య శ్రీ సేవలు ఉన్నాయో తెలుసుకుని ఆ హాస్పిటల్ కి వెళ్లాలని కోరుతున్నాం ఒకవేళ తక్కువ ఖర్చుతో కూడుకున్న బిల్లులను సిఎంఆర్ఎఫ్ సేవల కింద పెట్టుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజి రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు తహేర్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి దిగాంబర్ రెడ్డి,గుండె రావు పాటిల్,బ్రహ్మ నంద్ రెడ్డి,రాధ కిషన్ సెట్,లింగా రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నర్సింలు,మాణిక్ గౌడ్, కిషన్ శివరాజ్ సలావుద్దీన్,రఘుపతి రెడ్డి,మిస్కిన్,సిద్ధ రెడ్డి,సచిన్ పాటిల్,పండరి నాథ్,శివ రెడ్డి హన్మంతు శంకర్,సికిందర్ రెడ్డి,అఖిలేష్ రెడ్డి,శివయ్య స్వామి,శంకర్ రెడ్డి శదుల్ చిస్తి,మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలపై అవగాహన

## పాఠశాలలో స్వచ్ఛతపై అవగాహన



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమాలలో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సమూహంగా ఏర్పడి స్వచ్ఛతాహి సేవ ఆకారంలో మానవహారాన్ని నిర్వహించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ మున్సిపల్ అధికారులు ఉపాధ్యాయులు చీపుర్లు పట్టి శ్రమదానం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు రఘురాంరెడ్డి నారాయణ వార్డు ఆఫీసర్లు హెచ్ఎం మంగీలాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.వార్డులలో అవగాహన కార్యక్రమాలు మున్సిపాలిటీ పరిధిలోని 1, 19 వార్డులలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలకు తడి పొడి చెత్త హానికర చెత్తను వేరు చేసే అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తను ఇంటి వద్దకే వచ్చే చెత్త సేకరణ వాహన సిబ్బందికి అందించాలని సూచించారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్పీలు ఆయా వార్డుల మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన మహిళ కుటుంబానికి ఆర్థిక సాయం

కొల్చారం మేజర్ న్యూస్.బీ మెదక్ జిల్లా కొల్చారం మండలంపొతంశెట్టిపల్లి గ్రామ వడ్డెర కాలనీకి చెందిన దుర్గమ్మ నిన్న పొతంశెట్టిపల్లిలోని పెట్రోల్ బంకు వద్ద గుర్తు తెలియని కారు ప్రమాదంలో మృతి చెందింది మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు కొల్చారం మండల గౌడ్ సంఘం అధ్యక్షుడు మరియు మాజీ సర్పంచ్ నాయిని సునీత వెంకట్ గౌడ్ (గజిని) గారు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పొతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ గడ్డమీదినర్సింలు. కొమ్ముల యాద గౌడ్. చిట్యాల యాదయ్య. మాజీ ఎంపిటిసి సాయిని సిద్దిరాములు కొమ్ముల రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# తూప్రాన్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

## బిసి జిల్లా సంక్షేమ ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక బస్టాండ్ ఆవరణంలోని కొండ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 15వ వార్డు అధ్యక్షులు బాయికాడ ఆంజనేయులు వెంకటేష్ హుస్సేన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.